నేడు బాబ్లీ ప్రాజెక్ట్ నీటి విడుదల

రెంజల్, జూన్ 30: సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఈనెల 1న ఎగువన మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి వేస్తారని, సోమవారం మండలంలోని కందకుర్తి గోదావరిలోకి నీరు చేరుతుందని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరినదిలోకి భారీగా నీరు చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులు, జాలర్లు నదిలోకి వెళ్లవద్దని హెచ్చరించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కోటగిరి, జూన్ 30 : కోటగిరి మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నేడు (సోమవారం) ఎంపీపీ వల్లెపల్లి సునీతా శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అధికారులు నివేదికతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

24 గంటలపాటు వైద్యసేవలందించాలి

రుద్రూర్, జూన్ 30 : మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు 24 గంటల పాటు వైద్యసేవలు అందించాలని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి స్పోక్ పర్సన్ ఇర్ఫాన్ ఆదివారం కోరారు. పీహెచ్‌సీలో 4 గంటల వరకు మాత్రమే వైద్యసేవలు అందుతున్నాయని, ఆ తర్వాత ఎమర్జెన్సీ కేసులు వస్తే బోధన్‌కు వెళాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. రాత్రివేళల్లో ప్రమాదాలు జరిగితే కనీసం వైద్యులకు చూపించే అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. రుద్రూర్ పీహెచ్‌సీలో 24 గంటల పాటు వైద్యసేవలు అందేలా చూడాలని కోరారు.

ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న రైసింగ్ యూత్ సభ్యులు

ఇందల్వాయి, జూన్ 30 : నందిపేట మండలం మారంపల్లికి చెందిన చౌకి లావణ్య అనారోగ్యంతో బాధపడుతున్నది. విషయం తెలుసుకున్న ఇందల్వాయి మండలం సిర్నాపల్లికి చెందిన రైసింగ్ యూత్ సభ్యులు బాధితురాలికి ఆదివారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు భూమేశ్, సెక్రటరీ వడ్డూరి సంతోష్, కుందేని గణేశ్, సభ్యులు వెంకటేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

కరీంనగర్ తరలిన ముదిరాజ్‌లు

ఖలీల్‌వాడి, జూన్ 30 : కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నిజామాబాద్ నుంచి ముదిరాజ్ కులస్తులు తరలివెళ్లారు. ముదిరాజ్‌లు ఐకమత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండా ప్రకాశ్ సూచించారని ముదిరాజ్‌లు తెలిపారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, మొచ్చ శ్రీనివాస్, రఘురాం, బుచ్చన్న తదితరులు ఉన్నారు.

7న 'చలో ఈదుమూడి'

ఖలీల్‌వాడి, జూన్ 30: ప్రకాశం జిల్లా ఈదుమూడి వద్ద ఈనెల 7న నిర్వహించే మాదిగల జనజాతర సభకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపకుడు బీఎస్ రమేశ్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఇందుకు 'చలో ఈదుమూడి' కరపత్రాలను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజివి, నగర అధ్యక్షుడు మాదారపు రాములు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు సాయన్న, గంగాధర్, బాలరాజు, దేవన్న, భూపాల్ పాల్గొన్నారు.

నేడు రాజ్‌భవన్ ముట్టడి

ఖలీల్‌వాడి, జూన్ 30 : 'నీట్' పేపర్ లీకేజీకి కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు (సోమవారం) రాజ్‌భవన్ ముట్టడి నిర్వహించనున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. జిల్లాకేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో సమావేశం నిర్వహించారు. పీడీఎస్‌యూ ప్రధానకార్యదర్శి కర్క గణేష్, అనిల్ మాట్లాడుతూ.. రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థులు, మేధావి వర్గం వారు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో నాయకులు విష్ణు, అషూర్, నరేందర్, మహిపాల్, అనిల్, నిఖిల్, గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public/Banks/Financial Institutions, are hereby informed that My client **Smt. Samala Vani W/o Samala Srinivas,** R/o H.No.5-6-556, Pragathinagar, Nizamabad, is absolute owner of the Agricultural Land in Sy.No.1171/1/1/1/1/1/1/1/1/1/1/1, Ext. 0.03 gts, situated at Bardipur Village shivar of Dichpally, Mandal of Nizamabad,Dist, As bounded By:North: Land of Srinivas, South:Land of Sagar, East:Land of Mohan Rao & West: Plots of Neighbours, vide Regd.Sale Deed No.185 of 2023, Dt. 17.02.2023, DHARANI, Thasildhar/S.R.O, Dichpally, and issued Pattadhar Pass Book & Title Deed No.60858 X T11060032517, through this **Smt. Samala Vani,** is absolute owner of the Agricultural Land in Sy.No. 1171/1/1/1/1/1/1/1/1/1/1/2, Ext. 0.03 gts.

Further represented by My client that Some Un-Known Person/s /Third Party/s, who are not related to directly/indirectly to the above said land, not having proper Title, are Miss-Representing innocent people and trying to alienate/sale the above said land such sale is null and void, and also My Client not entered any sale Agreement/Deed/s/GPA,etc, to any body so far.

Therefore, call upon general public/financial institutions in particulars are hereby not to deal such Un-Known Person/s or Third Party/s, etc.

Sd/- **E.JAYASIMHA,** Advocate
Vinayak Nagar, Nizamabad Cell:9490242033

PUBLIC NOTICE

General Public/Banks/Financial Institutions, are hereby informed that My client **Sri. Samala Srinivas S/o Samala Raja Mallaiah,** R/o H.No.5-6-556, Pragathinagar, Nizamabad, is absolute owner of the Agricultural Land in Sy.No. 1171/1/1/1/1/1/1/1/1/1, Ext. 0.05 gts, situated at Bardipur Village shivar of Dichpally, Mandal of Nizamabad,Dist, As bounded By: North: Land of Srinivas, South:Land of Sagar, East:Land of Mohan Rao & West: Plots of Neighbours, vide Regd.Sale Deed No.1119 of 2022, Dt. 22.11.2022, DHARANI, Thasildhar/S.R.O, Dichpally, and issued Pattadhar Pass Book & Title Deed No.60808 XT 110600 32486, through this **Sri. Samala Srinivas,** is absolute owner of the Agricultural Land in Sy.No. 1171/1/1/1/1/1/1/1/1/1/2, Ext. 0.05 gts.

Further represented by My client that Some Un-Known Person/s /Third Party/s, who are not related to directly/indirectly to the above said land, not having proper Title, are Miss-Representing innocent people and trying to alienate/sale the above said land such sale is null and void, and also My Client not entered any sale Agreement/Deed/s/GPA,etc, to any body so far.

Therefore, call upon general public/financial institutions in particulars are hereby not to deal such Un-Known Person/s or Third Party/s, etc.

Sd/- **E.JAYASIMHA,** Advocate
Vinayak Nagar, Nizamabad Cell:9490242033

బోధన్‌లో బోనాలతో మహాలక్ష్మి ఆలయానికి తరలివెళ్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు

మోర్తాడ్ మండలం సుంకెట్‌లో వలగొడుగు, గంగాజలాలతో ఊరేగింపు

ఘనంగా బోనాల పండుగ

చందూర్‌లో బోనాల ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

ఆర్మూర్‌లో సర్వసమాజ్ ఆధ్వర్యంలో..

బోధన్/చందూర్/ మోర్తాడ్/ ఆర్మూర్‌టౌన్, జూన్ 30: చందూర్ మండలకేంద్రంలో మహాలక్ష్మి అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు అంబర్‌సింగ్, ఎంపీపీ లావణ్యా రాంరెడ్డి, వైస్ ఎంపీపీ దశాగౌడ్, మాజీ సర్పంచ్ సాయారెడ్డి, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, సొసైటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో ఆదివారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు ఇండ్ల నుంచి బోనాలతో పోస్టాఫీస్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి మహాలక్ష్మి మందిరానికి చేరుకున్నారు. గాండ్ల తేలికుల సంఘం, పద్మశాలీ సంఘం సభ్యులు నైవేద్యాలతో మహాలక్ష్మి ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వానలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. కార్యక్రమంలో ఆయా కుల సంఘాల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు జలాభిషేకం

మోర్తాడ్, జూన్ 30: మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు గంగాజలాలతో గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. గ్రామంలో గంగాజలాలు, వలగొడుగుతో ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాల వరకు వెళ్లి పూజలు నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మల్లేశ్, నవీన్, కులసంఘ పెద్దలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘంలో హోమం

కోటగిరి, జూన్ 30 : మండలకేంద్రంలోని ముదిరాజ్ సంఘాన్ని ఇటీవల నిర్మించారు. సంఘంలో ఆదివారం ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం హోమం నిర్వహించారు. వేదపండితుడు రాజేశ్వర్ జోషి ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి రూ. 65 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. సంఘంలో శుభకార్యాలు, వివాహాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సాయిలు, గంగాధర్, గణేశ్, హన్మాండ్లు, రాజయ్య, కప్ప సంతోష్, ఎల్లప్ప, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఊర పండుగ

ఆర్మూర్‌టౌన్, జూన్ 30: ఆర్మూర్ పట్టణంలో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊర పండుగ నిర్వహించారు. గ్రామదేవతలకు జలాభిషేకం నిర్వహించారు. సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో హోమంలో పాల్గొన్న ముదిరాజ్ కులస్తులు

రైతులందరికీ 'రైతుభరోసా' ఇవ్వాలి

ఇందల్వాయిలో సభలో మాట్లాడుతున్న డీసీవో శ్రీనివాస్‌రావు

డిచ్‌పల్లి/ ఇందల్వాయి/ఆర్మూర్‌టౌన్, జూన్ 30 : రైతు భరోసా పథకంపై వ్యవసాయాధికారులు రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. జిల్లా పలు సొసైటీల్లో ఆదివారం మహాజన సభలు నిర్వహించగా.. అధికారులు రైతుల అభిప్రాయాలను సేకరించి, వివరాలను నమోదు చేసుకున్నారు. డిచ్‌పల్లి మండలం రాంపూర్, మెంట్రాజ్‌పల్లి గ్రామాల్లోని రైతువేదికల్లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రత్యేక మహాజన సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, ఏడీఏ ప్రదీప్‌కుమార్ హాజరై మాట్లాడారు. 10 ఎకరాల రైతుకు రైతుభరోసా అమలుచేయాలని, నాలా భూములు, చెరువులు, సాగులేని భూముల రైతులకు అవసరం లేదని తీర్మానించారు. కార్యక్రమంలో డీసీవో శ్రీనివాస్‌రావు, విండో చైర్మన్లు తారాచంద్, శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు రూపేశ్, సంధ్య, రేఖ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు నల్లవెల్లి సొసైటీలో మహాజన సభను నిర్వహించారు. సభకు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్, డీసీవో శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడారు. రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి, మహాజన సభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు. ఆదాయ పన్నుతో సంబంధం లేకుండా అందరి రైతులకు రైతుభరోసా ఇవ్వాలని, ప్రతి సీజన్‌లో జూన్ 10, నవంబర్ 15 లోగా రైతుబంధు సాయం అందేటాచూడాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఏ ప్రదీప్‌కుమార్, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవోలు ప్రకాశ్‌గౌడ్, శ్రీశైలం, సీఈవో తేజాగౌడ్, రతన్, ఎంపీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ భూసాని

పలు సొసైటీల్లో మహాజన సభలు

అంజయ్య, వైస్‌చైర్మన్లు మారుతి, రమేశ్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణం పెర్కిట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రత్యేక అధికారి శ్రీరామ్ నిర్వహించిన ప్రత్యేక మహజన సభ వాడివేడిగా సాగింది. రైతు భరోసాపై సలహాలు, సూచనలు స్వీకరించామని అన్నారు. అనంతరం యూరియా లభించడం లేదంటూ పలువురు రైతులు సొసైటీ చైర్మన్, పాలకవర్గాన్ని ప్రశ్నించడంతో కొద్దిపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పాలకవర్గ సభ్యులు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు, రైతులు

ముప్కాల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా నర్సయ్య

ముప్కాల్, జూన్ 30: ముప్కాల్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొమ్మల నర్సయ్య, సెక్రటరీగా జక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా గడ్డం సురేశ్ రెడ్డి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో జాలరి మృతి

నవీపేట, జూన్ 30: జన్నేపల్లి గ్రామంలో జాలరి ఆదివారం తెల్లవారుజామున అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నందిపేట మండలం సిద్దాపూర్ గ్రామానికి చెందిన సుద్దపలి చందన్న(47) అనే జాలరి ఎనిమిదేండ్ల క్రితం నవీపేట మండలం జన్నేపల్లి గ్రామానికి బతుకుదెరువు కోసం కుటుంబంతో వచ్చాడు. మూడు నెలల క్రితం చందన్న కుమారుడిపై యాక్సిడెంట్ ఘటనలో కేసు నమోదైంది. కుమారుడు గల్ఫ్‌దేశం వెళ్లాల్సి ఉంది. కుమారుడు దుబాయ్‌కి వెళ్తాడో లేదోననే బెంగతో మనస్తాపానికి గురై ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడికి భార్య గంగామణి, కుమారుడు, కూతురు ఉన్నారు. చందన్న మృతిపై పలు అనుమానాలున్నాయని మృతుడి తమ్ముడి కుమారుడు సాయిలు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆర్మూర్ పట్టణంలో..

రవి(ఫైల్)

ఆర్మూర్‌టౌన్, జూన్30: పట్టణంలోని జిరాయత్ నగర్‌లో బండ రవి(37) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జిరాయత్ నగర్ సమీపంలో నివాసముంటున్న రవి శనివారం రాత్రి బయటికి వెళ్లి తన బంధుమిత్రులతో కలిసి మద్యం సేవించాడు. రాత్రి తొమ్మిది గంటల సమయంలో రవికి ఆయన భార్య లావణ్య ఫోన్ చేసి ఇంటికి రమ్మని చెప్పింది. ఇక్కడ గొడవ జరుగుతోందని, తర్వాత వస్తానని రవి తన భార్యకు చెప్పాడు. గొడవ ఎక్కడ జరుగుతోందని భార్య అడిగినా చెప్పలేదు. తానే త్వరగా వస్తానని అన్నారు. ఆ తర్వాత భార్య ఎన్ని సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. పిల్లలు ఏడ్వడంతో వారితోపాటు ఆమె నిద్రపోయింది. ఉదయం కాలనీవాసులు వచ్చి రవి అక్కడ పడి ఉన్నాడని తెలిపారు. ఘటనా స్థలానికి వెళ్లగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తన భర్త మృతిపై అనుమానం ఉందని మృతుడి భార్య ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో రవి కుమార్ తెలిపారు.

జాతీయ రహదారి పనులకు ఇసుక కేటాయింపు

రెంజల్, జూన్ 30: మండలంలోని బోర్గాం గ్రామ శివారులో ఈనెల24న సీజ్ చేసిన ఇసుకను జాతీయ రహదారి పనులకు వినియోగించేందుకు అనుమతించినట్లు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరినది నుంచి ట్రాక్టర్లతో ఇసుకను తరలించిన అక్రమార్కులు బోర్గాం పంట పొలాల్లో నిల్వ చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు సుమారు వెయ్యి ట్రిప్పుల ట్రాక్టర్ల ఇసుకను ఇటీవల తహసీల్దార్ సీజ్‌చేసిన విషయం విధితమే. కలెక్టర్ ఆదేశాల మేరకు వాల్టా చట్టం ప్రకారం బోధన్- భైంసా జాతీయ రహదారి పనుల కోసం గుత్తేదారు రూ. 6 లక్షలు డీడీ రూపంలో ప్రభుత్వ ఖాజనలో జమ చేశాడని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం నుంచి జూలై 3 వరకు వివిధ ప్రదేశాల్లో సీజ్ చేసిన ఇసుకను ఎనిమిది టిప్పర్ల సహాయంతో తరలించేలా అనుమతులు జారీ చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు.

విధి నిర్వహణలో అందించే సేవలతోనే గుర్తింపు

రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న డీఎం

శక్కర్‌నగర్, జూన్ 30: ఉద్యోగులు విధి నిర్వహణ అందించే సేవలతోనే గుర్తింపు లభిస్తుందని బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. బోధన్ ఆర్టీసీ డిపోలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఎండీ రహ్మాన్, ఎండీ అలీముద్దీన్‌ను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో ఉద్యోగులు అందించే సేవలు ఎనలేనివని అన్నారు. విరమణ పొందిన ఉద్యోగులు ఆయురారోగ్యాలతో సంపూర్ణ జీవితం గడపాలని డీఎం ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఫ్ఎం హరిప్రసాద్ గౌడ్, ఎస్టీఐ లక్ష్మణ్, టీఐ సృజన, బీఏ రాణి పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

బోధన్ రూరల్, జూన్ 30: ఈనెల 7న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు విద్యాసాగర్ కోరారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లింబూరి లక్ష్మణ్, మందర్న నాగురావు, చంటి, సుభాష్, నాగురావు పాల్గొన్నారు.

వనభోజనాలకు తరలిన ప్రజలు

మాక్లూర్, జూన్ 30: మండలంలోని ముల్లంగి(బి), మాక్లూర్, బోంకన్‌పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం ప్రజలు వనభోజనాలకు తరలివెళ్లారు. గ్రామంలోని గ్రామదేవతలకు గంగాజలంతో అభిషేకం చేశారు. డప్పువాయిద్యాలు, వలగొడుగులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఆలయాల్లో జలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వనభోజనాలకు తరలివెళ్లి పిల్లాపాపలతో సంతోషంగా గడిపారు.

రెంజల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. పరిశుభ్రతలో గ్రామాలకు ఆదర్శంగా నిలవాల్సిన కార్యాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి ప్రజాపాలన దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలు పందులను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.

-రెంజల్, జూన్ 30

సీఎం రాకతో ట్రాఫిక్ మళ్లింపు

సీపీ కల్మేశ్వర్‌తో మాట్లాడుతున్న ఐజీ సుధీర్ బాబు

వినాయక్‌నగర్, జూన్ 30 : పీసీసీ మాజీ చీఫ్ ధర్మపురి శ్రీనివాస్ అంత్యక్రియలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వచ్చిన సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు నిర్వహించారు. నగరంలోని ప్రగతినగర్ ప్రాంతానికి చుట్టుపక్కల ఉన్న లింక్‌రోడ్‌లతోపాటు పూలాంగ్ చౌరస్తా నుంచి ప్రగతినగర్ వరకు ప్రధానరోడ్డుపై రాకపోకలను మళ్లించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా హైదరాబాద్ రోడ్డుకు ఇతర మార్గాల నుంచి వచ్చే లింక్ రోడ్లను బారికేడ్లతో మూసివేశారు. ఇతర మార్గాల ద్వారా వాహనదారులను పంపించేలా చర్యలు చేపట్టారు.

బందోస్తును పర్యవేక్షించిన ఐజీ

డీఎస్ అంత్యక్రియలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరైన సందర్భంగా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటుచేసింది. బందోబస్తును ఐజీ సుధీర్‌బాబు, సీపీ కల్మేశ్వర్ పర్యవేక్షించారు. సివిల్, ఏఆర్, స్పెషల్ పార్టీ టీములు బందోబస్తులో పాల్గొన్నాయి. ఏసీపీ రాజావెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బందోబస్తులో ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డితో పాటు వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, సౌత్, నార్త్ రూరల్ సీఐలు సురేశ్ కుమార్, సతీశ్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలత, డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్‌కు ఘన నివాళి

డీఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హరిదా రచయితల సంఘం ప్రతినిధులు

సుభాష్‌నగర్, జూన్ 30 : మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్‌కు హరిదా రచయిత సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. జిల్లాకేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో డీఎస్‌కు శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. డీఎస్ ప్రోత్సాహంలో నిజామాబాద్ జిల్లాలో అనేక సాంస్కృతిక సాహిత్య సమారోహాలు జరిగాయని, నిజామాబాద్ జిల్లాలో 2006లో నందినాటకోత్సవాలు కూడా నిర్వహించారని అన్నారు. డీఎస్ మృతి రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో కవి పంచరెడ్డి లక్ష్మణ్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య, స్వర కోకిల అధ్యక్షుడు బెజుగం శ్రీనివాస్, ఇందూరు యువత అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, భట్టు శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొని డీఎస్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల, జూన్ 30: కాంగ్రెస్ సీనియర్ నేత డీఎస్ మృతి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ.. డీఎస్ తమ గ్రామంలో జన్మించారని, ఆయన ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముస్కు మోహన్‌రెడ్డి, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లకు చెందిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ బాబాయి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, మాజీ విప్ ఈరవత్రి అనిల్ పరామర్శించారు. వారి వెంట జడ్పీటీసీ గుల్లె రాజేశ్వర్, పార్టీ మండల అధ్యక్షుడు దేవారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు లింగారెడ్డి, సున్నపు అంజయ్య, తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, టమాట రవి, బాలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పక్కన ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చాలి

గుంతను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కోటగిరి, జూన్ 30 : మండలకేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ పక్కనే గుంత చాలా ప్రమాదకరంగా ఉందని, విద్యార్థులు ప్రమాదాల బారిన పడక ముందే గుంతను పూడ్చాలని సీపీఎం నాయకుడు నన్నేసాబ్ కోరారు. పాఠశాల సమీపంలో ఉన్న గుంతను ఆదివారం పరిశీలించారు.

దేశ సంస్కృతి పరిరక్షణకు కృషి చేయాలి

విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పిట్ల కృష్ణ మహరాజ్

ఎడపల్లి, జూన్ 30: దేశ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు యువత కృషి చేయాలని మల్లారం లింగేశ్వర ఆలయ వ్యవస్థాపకుడు బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్ అన్నారు. ఆదివార